# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 27 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8


## ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తాం...

**మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం. సెప్టెంబర్ 26 మనంన్యూస్ ప్రతినిధి :** నగరంలోని డ్రైవర్స్ కాలనీ కబరస్తాన్‌లో మరొక మస్జిద్ నిర్మాణంకు గురువారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు శంకుస్థాపన చేసారు.కార్యక్రమంలోముత వల్లిలు కే.యం. షఫీఉల్లా, కె.యం.షకిల్ షఫీ, పెనుగొండ దర్గా పెద్దలుతాజ్‌బాబా, డాక్టర్. సయ్యద్ షా,

మిగతా 2లో

# రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధికి పెద్దపీట



**రాష్ట్ర బీసీ, సంక్షేమ,చేనేత, జౌళి శాఖామాత్యులు సవితమ్మ ✦ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**

*రాయుదుర్గం పూర్తి స్థాయి మౌలిక సదుపాయులు కల్పించి రాయుదుర్గం టెక్స్‌టైల్స్ పార్కును అభివృద్ధి చేయనున్నామని, టెక్స్‌టైల్స్ పార్కులో ఖాళీగా ఉన్న ప్లాట్లను అర్హులకు కేటాయించనున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు.రాయుదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తో కలిసి గురువారం రాయుదుర్గం టెక్స్‌టైల్స్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాలవ శ్రీనివాసులు ఎంపీగా ఉన్న సమయుంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు రెండు టెక్స్‌టైల్స్ పార్కును మంజూరు చేయించారన్నారు.*



**రాయదుర్గం సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** వాటిలో రాయదుర్గంలో ఒకటి,కానూరులో మరో పార్కును ప్రారంభించారన్నారు. రాయదుర్గంలో టెక్స్ టైల్స్ పార్కులో 2014-19 టీడీపీ ప్రభుత్వం హయాంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 55 వరకు ప్లాట్లు నిర్మించామని, వాటిలోని ఎనిమిదింటిలో వ్యాపారాలు సైతం ప్రారంభమయ్యారన్నారు. గడిచిన 5 ఏళ్లలో జగన్ చేనేత పరిశ్రమను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం రాయదుర్గంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కును సందర్శించలేదన్నారు. ఈ పార్కులో ఉన్న ప్లాట్లను కొందరు అనర్హులకు ఇవ్వడం వల్ల వృథాగా పడి ఉన్నాయన్నారు.వాటిని అర్హులకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం గతంలో మాదిరిగానే చేనేత రంగానికి ప్రాముఖ్యత నిస్తోందన్నారు. అందులో భాగంగా త్వరలో నూతన టెక్స్ టైల్స్ పాలసీని కూడా తీసుకురానుందన్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కును అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. పార్కులు నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. మార్కెటింగ్ రంగంలో రోజు రోజుకూ చోటు చేసుకున్న మార్పులకను గుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రెండ్ తగ్గట్లుగా మార్కెటింగ్ నైపుణ్యాలు పెంచేలా వ్యాపారులకు, తయారీదారులకు శిక్షణివ్వనున్నట్లు మంత్రి తెలిపారు. రాయదుర్గంలో గార్మెంట్ పరిశ్రమలో వేలాది ఉపాధి పొందుతున్నారన్నారు. గార్మెంట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేలా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాయందుర్గం టెక్స్ టైల్స్ పార్కులో శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**బయ్యర్లు, సెల్లర్లతో సమావేశాలు...** రాయదుర్గంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కును ఎమ్మెల్యేతో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలోఉత్పత్తిఅయ్యినవస్త్రాలు త్వరితగతిన అమ్మకాలయ్యేలా తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. టెక్స్ టైల్స్ పార్కుల దగ్గర గార్మెంట్స్ పరిశ్రమ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కలుగడమేకాకుండా, తయారీ దార్లకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దీనివల్ల పరోక్షంగా లక్షలాది మంది కార్మికులకు లబ్ధికలుగుతుందన్నారు.

**పరిశ్రమలకు పెద్దపీట...**పూర్వం దేవతల చేసే యజ్ఞాలను రాక్షసులు భగ్నం చేసినట్లు... గడిచిన అయిదేళ్లలో జగన్ టీడీపీ హయాంలో అభివృద్ధి చెందిన చేనేత పరిశ్రమను గాలికొదిలేశారని మంత్రి సవితమ్మ మండిపడ్డారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల్నింటిని నిలిపేసి, కేవలం జగనన్న నేతన్న హస్తం

మిగతా 2లో

# ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అదోగతి పాలయ్యింది




- ✦ కేవలం వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది
- ✦ కేతిరెడ్డి అవినీతి, అక్రమాలను బయటపెడతాం,గుర్రాల కోటను బద్దలు కొడతా

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్**

*ఇదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అదోగతి పాలయ్యిందని, వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.తాడిమర్రి మండలంలో గురువారం జరిగిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా జరిగిన బహిరంగ సమావేశంలో రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిర్బంధ నియంతృత్వ పాలన నుంచి విముక్తి కలిగించిందని పేర్కొన్నారు.*

**ధర్మవరం సెప్టెంబర్ 26 మనంన్యూస్:** తమ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారన్నారు. జగన్మోహనరెడ్డి తన అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను వై.ఎస్.జగన్ దుర్వినియోగం చేసారన్నారు.ఇదేళ్ల పాలనలో ఒక్క రోజు కూడా సామాన్య ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు.. జగన్ కాలనీల పేరుతో నిధులు దోచుకున్నారన్నారు. రాష్టంలో అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, రౌడీయిజం రాజ్యమేలిందన్నారు. అర్హులైన పేదలకు అన్నివిధాలా అన్యాయం జరిగిందన్నారు. పేదలకు కనీసం గృహ నిర్మాణాలు కూడా జరుగలేదన్నారు.పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న అన్నా క్యాంటీన్లను మూసివేయడంతో పేదలే వైసిపికి తగిన గుణపాఠం చెప్పారన్నారు.నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నెలలోనే ఫించన్ మొత్తం రూ. 4,000లకు పెంచడం జరిగిందన్నారు. వైసిపిపాలనలోపింఛన్ మొత్తం రూ.3 వేలకుపెంచడానికిఇదేళ్ల కాలం పట్టిందన్నారు.తమ కూటమి ప్రభుత్వం రాష్ట్రభివృద్ధికి అనేక చర్యలు చేపట్టింద న్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రానికి రాజధాని అయిన అమరావతిని, అభివృద్ధి చేయడం,పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం వంటివి జరుగగల వన్నారు. వైసిపి పాలనలో ధర్మవరం ఎమ్మెల్యేగా ఉన్నకేతిరెడ్డి నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధిపనులు చేయలేదన్నారు. భూకబ్జాలు, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై

మిగతా 2లో



## పాఠశాలలలో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ ప్రతినిధి :** పీఎం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాట్లు చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, ఐసిడిఎస్, కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా అటవీశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ న్యూట్రిషన్ గార్డెన్ త్వరితగతిన ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు మంచి ఆహారాన్ని

మిగతా 2లో



## ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తాం..

హోసిం, ఆరిఫ్ బాద్షా, నగరపాలక సంస్థ మేయర్ వసీం సలీం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, మత పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ లు మాట్లాడుతూ ఈ కబరస్థాన్ లో మరొక మసీదు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక వైపు నుండి మరో వైపుకి వెళ్ళడానికి కిలో మీటర్ దూరం ఉండటం వల్ల నమాజ్ కు వెళ్ళడానికి ఇబ్బంది పడుతుండడంతో మసీద్ ఏ రహీం ఖాద్రి పేరుతో మరొక మస్జిద్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం కోసం కోటి ఐదు లక్షల రూపాయల ఎమ్మెల్యే దగ్గుపాటి మంజూరు చేయడంపై ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుపై ఎమ్మెల్యే,ఎంపీలు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి పాటు పడతామన్నారు. మసీదుల మరమ్మత్తుల కోసం సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ముస్లింల సమస్యలను పరిష్కరించి వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తాజ్జుద్దీన్, షౌకత్, అంజాద్, జీలాన్ బాషా, బాబాజీ, బషీర్, షబ్బీర్, సమిఉల్లా, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధికి పెద్దపీట

పథకం ఒక్కటే అమలు చేశారన్నారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలోనూ అనర్హులకు,వైసీపీకార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావడం ద్వారా చేనేతకు భరోసా లభించిందన్నారు. 2014–19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురానున్నామని మంత్రి వెల్లడించారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు నూతన టెక్స్ టైల్స్ పాలసీ ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వంఅధికప్రాధాన్యతిస్తోందన్నారు.అన్నిరకాలఅనుమతులతో రాయితీలు కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో చేనేత, టెక్స్‌టైల్స్ పార్కు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యింది

చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన అవినీతి అక్రమాలు బయట పెడతామన్నారు. ముఖ్యంగా ఆయన చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన గుర్రాల కోటను బద్దలు కొడతామన్నారు.తమ కూటమి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బందులు కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు.తాడిమర్రి ప్రాంతంలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య,ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ కూచి రాము, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లావణ్య క్లినిక్‌ని మూసివేసి విచారణకు కమిటీ వేసిన డి.యం.అండ్.హెచ్.ఓ డా.ఈ.బి.దేవి



**అనంతపురం. సెప్టెంబర్ 26 మనంన్యూస్ ప్రతినిధి:** నగరంలోని రామ చంద్ర నగర్‌లో డా.లావణ్య నడుపుతున్న లావణ్య పాలి క్లినిక్ ను మూసివేసి విచారణకు ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్.ఈ. బి.దేవి తెలిపారు.ఈ క్లినిక్ తమ శాఖ అనుమతులకు విరుద్దంగా నడుస్తోందన్నారు. జిల్లాలోని కూడేరు మండలం హంసపల్లి గ్రామానికి చెందిన రామానాయుడు భార్య వేలూరు రాధ కడుపు నొప్పితో వైద్యం కోసం ఈ క్లినిక్ కు వెళ్లగా అక్కడి డాక్టర్ రమణ నాయక్ హిసెక్టమీ ఆపరేషన్‌చేయగఅది వికటించిందన్నారు. బాధితురాలి భర్త, ఆమె బంధువులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు తానువెళ్లి ప్రాథమిక విచారణ జరిపి నోటీస్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం గురువారం క్లినిక్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు..తదుపరి చర్యలు కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్య నిపుణులను విచారణ కమిటీగా నియమించడం జరిగిందని డి. ఎం.అండ్. హెచ్.ఓ. తెలిపారు.

# పాఠశాలలలో న్యూట్రిషన్ గార్డెన్స్ ఏర్పాటుకు కృషి చేయాలి

ఎలా పండిం చాలో, పర్యావరణంపై జ్ఞానాన్ని పెంపొందించుకొని తద్వారా పర్యావరణ సమస్యలను అధ్యయనం చేసే జీవన ప్రయోగ శాలలుగా, సేంద్రీయ పద్ధతుల పట్ల అవగాహన పెంపొందించడానికి, నేలల సంరక్షణ కోసం, స్థిరంగా జీవించడం నేర్చుకోవడానికి పర్యావరణ విద్యకు ఇది ఒక ప్రేరణగా ఉపయోగపడుతుందన్నారు.ఎకో – క్లబ్ లో క్రియాశీల సభ్యునిగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి ఉపయోగపడతాయని అన్నారు. అలాగే సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు, ఆకుకూరలు పండించుకునేది వారికి తెలియజేసే విధంగా చూడాలన్నారు. పాఠశాలల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాల ఆవరణము చుట్టూ మునగ, కరివేపాకు లాంటి మొక్కలను నాటాలన్నారు.. ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ కు సంబంధించి ఆ స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులను నోడల్ అధికారి నియమించే విధంగా చూడాలన్నారు. ప్రతి స్కూల్‌లో ఎకో – క్లబ్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పిల్లలకు కిచెన్ గార్డెన్ అంటే ఏమిటి దాని గురించి తెలియజేసే విధంగా పి.పి.టి.ని తయారు చేయాలన్నారు.అది చిన్న పిల్లలకు కూడా అర్థమయ్యే విధంగా ఉండేలన్నారు. కిచెన్ గార్డెన్ కు సంబంధించి కావలసిన పరికరాలను సర్వ శిక్ష అభియాన్ నిధుల నుండి పాఠశాలలకు ఇస్తున్న వాటి నుండి మొదటి విడతగా రూ.2 వేలు విడుదల చేసే విధంగా నివేదికలు పంపాలని అధికారులకు ఆదేశించారు. కిచెన్ గార్డెన్స్ ని మొదటి విడతలో 816 స్కూల్స్ లో ఏర్పాటు చేసే విధంగా చూస్తున్నామని అధికారులు తెలిపారు . కిచెన్ గార్డెన్ కు సంబంధించి హార్టికల్చర్ అసిస్టెంట్లను పర్యవేక్షణ చేసే విధంగా చూడాలన్నారు. అలాగే పిల్లల్లో బిందు సేద్యం గురించి అవగాహన పెంచేలా చూడాలన్నారు., స్కూల్ దగ్గరలోని ఆసక్తిగల రైతును కూడా కిచెన్ గార్డెన్స్ లో సభ్యునిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే స్కూల్ లో వర్మి కంపోస్టింగ్, వాటర్ హార్వెస్టింగ్, నీటి పునర్వినియోగం,రీసైక్లింగ్,బిందుసేద్యంలోనీటిని ఎలా పొదుపు చేయాలో అవగాహనకల్పించాలన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం అటవీశాఖని పుణులు సహకారం తీసుకోవాలని, కిచెన్ గార్డెన్ పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా చూడాలని అన్నారు.పాఠశాలలలో తగినంత ఖాళీ స్థలం లేనట్లయితే ఎలాంటికంటైనర్ల ను (మట్టి కుండలు, సిమెంట్ కుండలు, సిమెంట్ కంటైనర్లు ,పాడైన గిన్నెలు ,నీటి కట్ ట్యాంకులు ,బకెట్లు ,తిన్ బాక్సులు ,పెట్టెలు, డబ్బాలు ఉపయోగించని వాటర్ క్యాన్లు ,దెబ్బతిన్న సింకు, వాష్‌బేసిన్ లను పండ్లు,కూరగాయలనుపండించడానికి వినియోగించవచ్చని వారికితెలియజేయాలన్నారు.ఎకో–క్లబ్‌పాఠశాలస్థాయిలోప్రధానోపాధ్యాయుడు – టీం లీడర్ గా వ్యవహరిస్తారన్నారు.ఇద్దరు ఉపాధ్యాయులు – సహాయకులు గాను,ఒక తరగతిఉపాధ్యాయుడుసహాయకుడుగావిద్యార్థులు సభ్యులుగా ఉంటారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సభ్యులుగా ఉంటార న్నారు.ఎకో – క్లబ్ (జిల్లా స్థాయి)జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈఓ లు – చైర్ పర్సన్లుగా వ్యవహారిస్తారన్నారు.జిల్లావిద్యాశాఖఅధికారి–కన్వీనర్‌గాఉంటారన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంఇన్చార్జి,అటవీశాఖ,గ్రామీణ అభివృద్ధి, వ్యవ సాయ, ఉద్యాన శాఖ నుండిఅధికారులుప్రతినిదులుగావ్యవహారిస్తారన్నారు.అలాగే చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు –అధికారి కూడా ప్రతినిధిగా ఉండే విధంగా చూడాల న్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఈవో వరలక్ష్మి, ఏడి నాగరాజు, జిల్లా వ్యవసాయశాఖఅధికారిఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, కృషివిజ్ఞాన కేంద్రశాస్త్రవేత్తసుధారాణి,హార్టికల్చర్అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

– పెనుగొండ నందుట్రామా కేర్ బిల్డింగ్ మౌలిక వసతులు పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

– జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**పుట్టపర్తి, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేత చేతన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారిమీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా మరియు మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారిపైన పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. పెనుగొండలోని ట్రామా కేర్ సెంటర్లో అన్ని మౌలిక వసతులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి.జిల్లా విద్యాధికారి ద్వారా స్కూల్ పిల్లల తల్లి దండ్రుల చేత సమావేశం నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యం కు తెలియ జేయాలన్నారు. అలాగే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంతో మరియు ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు, సంబంధిత శాఖలుఅందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. పరిగి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా చెట్టుకు రేడియం స్టిక్కర్లు వేయాలి.హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహనకోసం ప్రత్యేక డ్రైవ్‌నునిర్వహించాలని జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించండి. జిల్లా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారుల కూడలి లో ధాబాలు రెస్టారెంట్లలో అన్ని చోట్ల కెమెరాలు ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కదిరి–మదనపల్లి జాతీయ రహదారిలో రబ్బరు పట్టీలను ఏర్పాటు చేయాలని అన్ని హైవేలకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని యన్‌యన్‌యచ్ ఏ ఐ అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రత కోసం ప్రతి మూడు నెలలకోసారి ర్యాలీలు అవగాహన శిబిరాలను నిర్వహిం చాలని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ఎన్ హెచ్ ఏఅధికారిభరత్,డియంయచ్ ఓ డాక్టర్ మంజువాణి, డిఇఓ మీనా, డిసిహెచ్‌ఓ తిపేంద్ర నాయక్, ఆర్అండ్ బి ఎస్ సి సంజీవరావు, పంచాయతీరాజ్ శాఖ మురళీమోహన్,ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధుసూదన్‌ల తోపాటు జిల్లాస్థాయి క్లయిమ్‌సెటిల్మెంట్‌కమిటీరోడ్‌సేఫ్టీకమిటీసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనంతలో మల్టీ లెవెల్ పార్కింగ్‌లు ఏర్పాటుకు చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్ ప్రతినిధి :**

అనంతపురం నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న బ్రిడ్జి కింద పార్కింగ్ స్థలాన్ని, పాత ఊరులోని తాడిపత్రి బస్టాండ్ సర్కిల్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్‌లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం స్థలాలను గుర్తించాలన్నారు. మోటార్ సైకిళ్ళు, ఇతరత్ర ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు,మిక్స్ డ్ వాహనాలు పార్కింగ్ కు స్థలాలను గుర్తించాలన్నారు. ఒక్కో మల్టీ లెవెల్ పార్కింగ్ ను రు.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. టవర్ క్లాక్ వద్దనున్న బ్రిడ్జి కింద ఖాళీ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడికక్కడ నిల్వ ఉన్న చెత్తను ఎప్పటికప్పుడుతొలగించాలన్నారు.అంతకు ముందు నగరంలోని కోర్ట్ రోడ్ లో ఉన్న పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ కార్యాలయ కాంపౌండ్‌లో ఉన్న నాలా ట్రాక్టర్ ట్రాలీని, జెసిబిలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్ క్యాప్ నిధులు రు.10 లక్షలతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద ట్రాలీ తీసుకు రావడం జరగగా, 15 ఫైనాన్స్ కింద ఒక్కోటి రు.36 లక్షల వ్యయంతో జెసిబిలను తీసుకు రావడం జరిగిందన్నారు.నగరంలో క్లీన్లీనెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, రోజువారి రిపోర్టులను అందించాలన్నారు. ట్రాలీ, జెసిబిలపై అనంతపురంమున్సిపల్‌కార్పొరేషన్ పేర్లను రాయాలన్నారు.కార్మికులకుడ్రెస్,హెల్మెట్ అందించా లన్నారు.కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఈఈ సూర్యనారాయణ, డిఈ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.






## బీసీల కులగణన జరపాల్సిందే : సాకేనరేష్ డిమాండ్

**అనంతపురం, సెప్టెంబర్ 26, మనంన్యూస్ :** బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలలెక్కలుతెల్చాలని లేకుంటే ప్రభుత్వాల పతనం తప్పదని దేశ జనాభాలో బీసీలు సగానికి పైగా కులం ఆధారంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయబడ్డారు తీవ్ర వివక్షతను ఎదుర్కొన్నారు, జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అత్యంత శోచనీయం ప్రభుత్వాలు పాలకులు బీసీలను నిర్లక్ష్యం చేస్తూ ఆర్థికంగా రాజకీయంగా వివక్షతకు గురి చేస్తున్నాయి దేశంలో ప్రస్తుతం జరగాల్సిన ప్రక్రియ కులాల ఆధారంగా జరగాలని అనేక కమీషన్లు గాని బిసి కులగణన జరిపి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు దక్కాల్సిన అవకాశాలు కల్పించాలని నివేదికలు ఇచ్చాయని తెలిపారు, దేశ ఆర్థిక రంగానికి వారి కుల వృత్తుల ద్వారా వెన్ను దన్నుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు, బీసీల కుల గణన విషయంలో తమ పోరాటాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు చాకలి మల్లేష్, బిసి వి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, బిసి యువజన సంఘం కార్యదర్శి ప్రసాదు, విష్ణు, రాజేష్, రామాంజి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి 25 లక్షలు మంజూరు

### మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** మండల పరిధిలోని గంగమ్మగుడి వద్ద వర్షపు నీరు,చెరువు నీరు నిలవడంతో భక్తులకు,ఇతర గ్రామాలకు వెళ్ళే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవిత దృష్టికి సోమందేపల్లి, పంది పర్తి, మంచేపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు తీసుకురావడం జరిగింది. గ్రామస్తుల కోరిక భక్తుల అవసరాలను గుర్తించిన మంత్రి సవిత తక్షణమే 25 లక్షల నిధులను కల్వర్టు నిర్మాణ కోసం మంజూరు చేయడం జరిగింది. దీంతోబుధవారం సాయంత్రం మంత్రీ సవిత కార్యాలయంలో మంత్రిని కలిసి,తమ ఆడ బిడ్డకు చీరను బహుకరించారు గంగమ్మగుడి భక్తులు. కార్యక్రమంలో హిందుపురం పార్లమెంటు తేదేపా అద్యక్షులు నిరుగంటిచంద్రశేఖర్,గంగమ్మగుడి పూజిరీ సంజీవరెడ్డి,పూజారి శంకర,నరసింహ మూర్తి,జవాజి కిష్టప్ప,పెద్దకోడిపల్లి నరసింహ తదితరులు పాల్గోనారు.

## మడకశిర సబ్ రిజిస్టర్‌గా నరసింహామూర్తి

### - ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు శుభాకాంక్షలు



**మడకశిర, సెప్టెంబర్ 26, మనంన్యూస్:** మడకశిర సబ్ రిజిస్టర్‌గా పి. నరసింహామూర్తి పదవి బాధ్యతలను స్వీకరించారు.ప్రభుత్వ బాధలిలో భాగంగా అనంతపురం నుంచి మడకశిర సబ్ రిజిస్టర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా కొత్తగా బదలిపై వచ్చిన సబ్ రిజిస్టర్ మూర్తిని కార్యాలయం సిబ్బంది డాక్యుమెంట్స్ రైటర్స్, తదితరులు మర్యాద పూర్వ కంగా కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాల యంకు వివిధ తమ పనులు నిమిత్తం, రిజిస్ట్రేషన్, తదితర వాటికి వచ్చే వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు తన వంతు బాధ్యగా పాటు పడు తానన్నారు.వినియోగ దారులు కూడా తమ కార్యాలయం సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.ఎమ్మెల్యే రాజును కలసి శు భాకాంక్షలు తెలిపిన సబ్ రిజిస్టర్: అనంతపురము నుంచి మడకశిర సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. నరసింహమూర్తి ఎమ్మెల్యే ఎంఎస్ రాజును మర్యాద పూర్వ కంగా కలసి పూలబొకేనందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర సబ్ రిజిస్టర్ కార్యాల యంలో గత 6 నెలలుగా రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేకపోవడంతో ఈ ప్రాంత వినియోగదారులు నాన ఇబ్బందులు పదారన్నారు. కావున సబ్ రిజిస్టర్ కార్యాలయంనకు వచ్చే వినియోగదారులకుప్రభుత్వ నాణ్య మైనసేవలను అందిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాల్సిందిగా ఆయన కోరారు. మడకశిరకు రెగ్యులర్ సబ్ రిజిస్టర్ రావడం పట్ల ప్రజలు, రైతులు వినియోగదారులు తదితరులుతమహర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్స్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం

### కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య బృందం





**సోమందేపల్లిటౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** పేదలకు మెరుగైన వైద్యం అం దించి, వారి జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ఉచిత గుండె పరీక్షల కార్యక్రమం చేపట్టినట్లు అనంతపురం జిల్లాకు చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి నిర్వాహకులు పేర్కొన్నారు. సోమందేపల్లికి చెందిన శ్రీ సాయి ఆసుపత్రి నిర్వాహకులు రఘువేంద్ర కుమారు, మహేశ్వరి లు పోస్ట్ ఆఫీస్ పక్కన ఉన్న తమ ఆరోగ్య కేంద్రంలో ఈ పరీక్షలను ఏర్పాటు చేశారు. నేటి కాలంలో పేద ప్రజలు గుండెకు సంబంధించిన సమస్యలు తెలుసుకోలేక చాలామంది అర్ధాంతరంగా తనవు చాలిస్తున్నారని ఈ ఉచిత గుండె పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ తరహా పరిక్ష లను సోమందేపల్లి శ్రీ సాయి ఆసుపత్రిలోనిర్వహిస్తారు అన్నారు. ఉచిత శిబిరానికి మండల ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

## నగరపంచాయతీ 3వ వార్డులోని స్మశానవాటికలో ముళ్లకంప చెట్లను తొలగించండి

### పెద్దల పండుగా సందర్బంగా సమాధులకు పూజలు చేయాలంటే శుభ్రం చేయాల్సిందే - కౌన్సిలర్ సురంగాల లక్ష్మయ్య





**మడకశిర,సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మడకశిర నగరపంచాయతీలోని 3వ వార్డు పావగడ రోడ్డు సదాశివాపురం వద్ద ఉన్న స్మశాన వాటికలో పెద్దగా పెరిగిపోయిన ముళ్ల కంపచెట్లను తొలగించి సమాధులవద్దకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ సురంగాల లక్ష్మయ్య గురువారం కమిషనర్ రంగ స్వామిని కలసి వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 3వ వార్డులో ఉన్న స్మశాన వాటికలో పెరిగి పెద్దవైన ముళ్ల కంప చెట్లును తొలగించకపోతే స్మశానం లోకి వెళ్లేందు తమవారి సమాధులకు పూజలు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్న కష్టాలను చూడలేక గత 3 సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ముళ్ల కంపచెట్లు తొలగిం చడంతో పాటు, స్మశాన వాటికను శుభ్రం చేయిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. 3 వార్డులో నివాసం ఉంటున్న ఎస్సీ, బిసి వర్గాలవారికి చెందిన వారి సమాధులు ఉన్నందున దసరా, విజయదశమి సందర్బంగా పెద్దల పండుగాలో భాగంగా వారివారి సమాధులకు పూజలు చేసేం దుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కావున ఈసారి కూడా పెద్దలపండుగకు స్మశాన వాటికలో ఉన్న సమాధులకు పూజలు జరుపుకు నేందుకు స్మశాన వాటికలో బలంగా పెరిగిన ముళ్లకంపె చెట్లను వెంటనే తొలగించేందు చర్యలు తీసుకో వలసిందిగా నగర పంచాయతీ అధికారు లను కౌన్సిలర్ సురంగాల లక్ష్మయ్య కోరారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు సురంగాల నాగరాజు, కౌన్సిలర్ భర్త నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ నారాయణప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

**ఓడి చెరువు, సెప్టెంబర్ 26, మనంన్యూస్:** ఓ డి చెరువు మండల లోని వర్కింగ్ జర్నలిస్టులు గురువారం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతి నిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టీవీ 5 రిపోర్టర్,బుద్ధలగోపీనాథ్‌రెడ్డినిఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు మౌలాలి పోటీ పడడంతో ఓటింగ్ ద్వారా శ్రీనివాసులును ఎన్ను కున్నారు. కార్యవర్గ సభ్యులుగా గుండ్లూరు బాబా, కత్తి ఆనంద్, కంచి రమణ, శ్రీకుర్తి నర్సింహులు (అయ్యప్ప) ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజే డబ్ల్యు జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాజీ సాదిక్, వసంతం. భుజంగరావు, తో పాటు సీనియర్ పాత్రికేయులు రంగప్ప షాజహాన్ చంద్రశేఖర్ రెడ్డి, టిన్ను మల్లికార్జునరెడ్డి , లక్ష్మన్న, మౌలాలి మహబూబ్ బాషా, ఆరీఫ్ పాల్గొన్నారు.



## ఆలయంలో అగర్ బత్తి బూడిద విభూతి నీరు తీర్థం నిమ్మకాయ ఇంటి దిష్టికి దోహద

### - ఎంత విచిత్రమో ఆ భగవంతుడి లీలలు

**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** ఆలయంలోకి వెళ్లిబయటికి వచ్చే టప్పటికిఅగర్బత్తిలు బూడిదగా మారి విభూది అవుతుంది.నీరు తీర్థం అవుతా యి. నిమ్మకాయ ఇంటి దిష్టికి ఎంతగానో దోహద పడటం తోపాటు మనకూ ధైర్యం అవుతుంది.బియ్యం దీవెనలు అందించే అక్షింతలు అవుతాయి.కొబ్బరి ప్రసాదం అవుతుంది.పొంగలి నైవేద్యం అవుతుంది.ఇన్ని మారినాఆలయం లోనికి వెళ్ళిమారకుండా వచ్చేది మనిషి మాత్రమే ఇప్పటికైనా ఆ భగవంతుడి లీలలనుఅర్థంచేసుకునిమనిషిమారకపోతే, మంచిని ప్రేమించక పొతే మాత్రం భవిష్యత్ అంతే సంగతులు అంటున్నారు అర్చకులు, పూజారులు, మేధావులు.






## మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీకి జన్మదిన శుభాకాంక్షలు

### - సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ వారికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘు వీరారెడ్డి హృదయ పూర్వక ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. సోషల్ మీడియా వేదికగా పెద్దాయనకు జన్మదిన దిన శుభాకాంక్షలతో మన్మోహన్ జీ సేవలను ఆయన గుర్తు చేసారు.ఆధునిక భారతదేశం యొక్క అద్భుతమైన ఆర్థిక ఆకృతిని చెక్కిన శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ నన్నారు.దానిని దృక్ప థంతో శక్తివంతం చేసి, అత్యంత నైపుణ్యం నిబద్ధతతో నడిపిస్తూ, కోట్లాది మందికి విద్యాహక్కు, సమాచార హక్కు, హక్కుతో సాధికారత కల్పించిన మహా గొప్ప ప్రజ్ఞశాలి మన్మోన్ సింగ్ జీ నన్నారు.ఉపాధికి, 21వ శతాబ్దంలో భారతదేశం యొక్క మార్గాన్ని నడిపించిన మరెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పెద్దాయన కు యావత్ భారత దేశం ఎంతగానో రుణపడి ఉందని చెప్పడానికి తాను గర్వపడుతు న్నానన్నారు. మేము మీకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి జవాబుదారీగా పనిచేద్దాం...

- సత్యసాయి బాబా ఆశీస్సులతో ప్రజలు మనల్ని ఎన్నికల్లో గెలిపించారు - ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉంది

- పుట్టపర్తి మున్సిపాలిటీ రూపురేఖలు మారుద్దాం - పుట్టపర్తి మున్సిపాలిటీ రేఎక్స్ అఫీషియో సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




**పుట్టపర్తి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మనమంతా జవాబు దారీగా పనిచేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిధులకు అధికారులకు పిలుపునిచ్చారు. సత్య సాయి బాబా ఆశీస్సులతో ప్రజలు ఎన్నికల్లో మనల్ని గెలిపించారన్నారు. ప్రతి ఒక్కరూ ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రజల కోసం పని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు పుట్టపర్తి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని దీనికి పార్టీలకతీతంగా అందరి సహకారం కావాలని ఎమ్మెల్యే కోరారు. కౌన్సిలర్ల అడిగిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకు వచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు అలాగే అత్యంత ప్రతిష్టాత్మకమైన భగవాన్ శ్రీసత్యసాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు నవంబర్ 23న వున్నాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని అందుకు తగిన ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పుట్టపర్తి అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. రోడ్లు, పారిశుధ్యం , త్రాగునీరు, వీధిలైట్లుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఇవి సత్వరమే అమలు జరిగేలా మున్సిపల్ పాలక సభ్యులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎక్కడ రాగినీటి సమస్య రాకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. పుట్టపర్తిలో అనేక సమస్యలు ఉన్నాయని దశల వారీగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టిందని గుర్తు చేశారు . అంతకు ముందు పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద





పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ కౌన్సిలర్లు రత్నప్ప చౌదరి ,సాయి లీల,వెంకట రమణమ్మ , లక్ష్మణ్ రావు, ఎనుముల పల్లి కౌన్సిలర్ తో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఇతర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు 28వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**గుంతకల్లు సెప్టంబర్ 26 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి,యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో పట్టణంలోని 28వ వార్డు నందు అవార్డు ఇంచార్జ్ బిఎస్. అనిత, అనంతపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బిఎస్. శ్రీధర్ ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల నుంచి అమలు చేసిన ఎన్నికల హామీలను వార్డు ప్రజలకు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు అడ్మిన్ రాము, సచివాలయ సిబ్బంది, జయమ్మ,తిరన్న మస్తానప్ప, వాల్మీకి గిరి, జంగా సురేంద్ర,ముని,28వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు నిత్య అన్నదానం

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** సద్గురు శ్రీ యోగి నారేయణ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూపురంలోని పద్మనాభ స్వామి దేవాలయం ముందుర 73 వ రోజు నిత్య అన్న సమర్పణ జరుగుతున్నది. గురువారం నాటికి 556 మందికు అన్నప్రసాద్ ఇవ్వడం జరిగింది. సెప్టెంబరు 26 తేదీన సేవాకర్తలు బబ్లు ఫ్యాన్సీ స్టోర్ వాళ్ళు 300 ఫైబర్ ప్లేట్లనుఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో బబ్లు సెట్ మిత బృందం కడ్లప్ప హరి స్వామి ,వెంకట రామప్ప, నాగరాజు,గొల్లన్న ,ఎస్సార్ మహేష్ కుమార్ ,సూర్యనారాయణ రెడ్డి, సద్గురు శ్రీయోగి నారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ రవిశంకర్ ప్రతిరోజు ప్రతి మనిషికి ఆకలితో ఉన్న వాళ్లకు అన్నప్రసాదం చేయాలని ఉద్దేశంతో ఒక మహా యజ్ఞంలో చేస్తున్నారు.



# అంగన్వాడి కార్యకర్తల వేతనాల నుండి వరద బాధితులకు సహాయం

**పుట్టపర్తి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** అంగన్వాడి, కార్యకర్తలు,హెల్పర్ల వేతనాల నుండి వంద రూపాయలు చొప్పున రాష్ట్రంలోని లో వరద బాధితులకుసహాయార్థంఅందజేయాలని ఐసిడిఎస్ పిడికి విడుదల సంబంధించి,హక్కు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు గురువారం పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా అంగన్వాడి వర్కర్స్ ,హెల్పర్స్, యూనియన్ అధ్యక్షురాలు శ్రీదేవి, కమిటీ సభ్యులు పద్మావతి ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వరద బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి



అవుతున్నారని, అదేవిధంగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో బుడమేరు ఉధృతికి ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, గృహ పరికరాలు విద్యుత్ పరికరాలు ధ్వంసమై ఎంతో నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవడానికి తమ వంతు సాయంగా ఒక్కొక్క అంగన్వాడి కేంద్రం నుండి 100 రూపాయలుచొప్పునసీఎంసహాయ నిధికి అందజేస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2500 అంగన్వాడి కేంద్రాల నుండి ఈ మొత్తాన్ని వారి జీతాల నుండి ఉన్నతాధికారుల సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్కు అందజేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అందించనున్నట్లు తెలిపారు. మూడు యూనియన్లుసమక్షంలో ఈ నిది ని సీఎం సహాయ నిధికి అందించే విధంగా అనుమతించాలని వారు కోరారు. ముంపుకుగురిఅయినఅంగన్వాడి కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు

# ప్రజా సంక్షేమం కోసం స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమం



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పురంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 నిర్వహించడం జరిగిందని నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర విజవ్ 2047 కార్యక్రమం నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ధర్మపురం, శ్రీకంఠా పురం దర్మపురం,మోడల్ కాలనీ ,మేలాపురం సత్యనారాయణపేట తది తర ప్రాంతాల వార్డులలో సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రజాప్రతినిధులు సచివాల సిబ్బంది తదిరులు మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకుని అభివృద్ధి సంక్షేమ వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ప్రజా అభిప్రాయ సేకరణకై స్వర్ణాంధ్ర విజన్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో ప్రజలు క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ప్రజల అభిమతం మేరకు పాలన ఉండాలని ఉద్దేశంతోటే మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రజలు అందరు సహకారం అందించి రాష్ట్ర అభివృద్ధికి వికసత్ ఆంధ్రకు తమ అమూల్యమైన సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డి ఇ రమేష్ కుమార్,నాయకులునాగరాజు,కౌన్సిలర్లు మంజుల గిరీష్ కుమార్ ,నాగమణి, అయూబ్,తెలుగుమహిళారాష్టకార్యదర్శి పరిమళ, నాయకులు ప్రెస్ వెంకటేష్ ,నవీన్ ,అమీన్, నజీర్, అహ్మద్ ,లింగప్ప ,సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మద్దనకుంటలో అవెన్యూ ఫ్లాంటేషన్‌కు శ్రీకారం - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**అమరాపురం, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతనని అందుకే ప్రతి ఒక్కరు మొక్కలునాటి పచ్చని చెట్లు పెంచాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన మద్దనకుంటలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం ద్వారా గురువారం ఎమ్మెల్యే రాజుతో పాటు, ఇంచార్జీ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, టిడిపి రాష్ట్ర రైతు ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తదితరులతో కలసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంలో భాగంగా అవెన్యూ ఫ్లాంటేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. చెట్లు పెంపకంలో భాగంగా వారు మొక్కలు పెట్టి నీరుపోశారు.ఎమ్మెల్యే రాజు మద్దన కుంట గ్రామానికి వచ్చిన సందర్భంగా మాజీ సర్పంచ్ శకునప్ప, మాజీ ఎంపీటీసీ విజయమ్మ రవి ప్రకాష్, స్థానిక టిడిపి నాయకులు, కార్య కర్తలు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కనాటి పచ్చని చెట్లు పెంచితే అవిపెరిగి పెద్దవై ఎందరికో నిడనివ్వడంతో పాటు ప్రశాంతమైన ప్రకృతికి ఎంతగానో దోహదపడుతున్నాయాన్నారు. మద్దన



కుంట గ్రామం పొలిమేరలో శిర రోడ్డులో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్న అవెన్యూ ప్లాంటేషన్ ను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందన్నారు. ప్రకృతి సహకరిస్తేనే మంచి వర్షాలు కురుస్తాయని, ప్రకృతికి ఆక్సిజన్ లాంటి పచ్చని చెట్లుఉంటేనే తద్వారా మనమందరం ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఉపాధి హమీ ఎపిడి లక్ష్మీనారాయణ, జెఇ జగదీష్, ఏపీఓ, మాజీ జడ్పీటీసీ, టిడిపి సీనియర్ నాయకుడు కె. నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల కన్వీనర్ గణేష్, తదితరులు స్థానిక కూటమి నాయకులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ పనితీరుపై మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ ప్రతినిధి :** అమరావతిలోని ఏపీ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ పనితీరుపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విభాగంలో చేపడుతున్న కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెటంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. వివిధ అంశాల్లో రియల్ టైంలో సమాచారం తీసుకుంటూ ప్రణాళికలను రూపొందించుకుంటున్న తీరును మంత్రికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు,ప్రస్తుత ఏపీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ప్రణాళిక విభాగం అధికారులను మంత్రి పయ్యావుల ఆదేశించారు. ఏయే రంగాల్లో ఫోకస్ పెడితే ఏపీ అభివృద్ధి జరుగుతుందన్న అంశంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశించారు.

# చినుకు పడితే చిత్తడి చిత్తడి

### చిన్నపాటి చినుకు పడితే...చిత్తుడే - ఇళ్ల ముందరే చెరువుల తలపిస్తున్న రోడ్లు



**అమడగూరు, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి చెరువులు తలపించేలా ఇళ్ల ముందరే నీరు నిల్వ ఉండదంతో ఆ ప్రాంతవాసులు నీటి, బురద మధ్యనే కాలం గడుపుతున్నారు. బుధవారం కురిసిన చిన్న పాటి వర్షానికి ఆ ప్రాంతం చిత్తడిగా మారడంతో ఆ ప్రాంత వాసులుతో పాటు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ రహదారి ఈ రహదారి గుండా ఆమడగూరు బస్టాండ్ ప్రాంతానికి పలు గ్రామాల నుంచి ప్రజలు , విద్యార్థులు ఈ రహదారు వెంటే రాకపోకలు చేస్తుంటారు. అయితే చెరువులు కుంటలు తలపించే విధంగా నీరు నిలవ ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గూండా పాదాచార్లు గాని, వాహనదారులు గాని వెళ్లాలంటే నీరు నిల్వ ఉండి ఆ ప్రాంతం బురదమయం కావడంతో దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే ఆ ప్రాంతంలో నివాసమున్న ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రావాలంటే జంకుతున్నారు. రాత్రిపూట అయితే దోమల బెడదతో అనారోగ్యం పాలవుతున్నట్లు ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల ముందరే నీరు నిలవ ఉండడంతో ఆ దుర్వాసన కూడా భరించలేకపోతున్నామని వారు తమ బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారు పనులు చేపట్టాలని వారు అధికారులను కోరారు.



# జెఆర్‌సిల్క్స వద్ద సిపిఐ మహా ధర్నా..

### - అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు - చేనేతల పొట్టకొడుతున్న జె ఆర్. సిల్క్స - అవినీతి అక్రమాలపై నిగ్గు తెలుస్తాం..
### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ - చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావులు ధ్వజం



**ధర్మవరం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** పట్టు, చేనేత పరిశ్రమలకు ప్రసిద్ధి గాంచిన ధర్మవరంకు సమీపంలోని బత్తలపల్లి మండలం వేల్పు మడుగు బస్టాప్ వద్దగల జే.ఆర్. సిల్క్ ఫ్యాక్టరీ యజమా నులు స్థానిక చేనేతకార్మికుల పొట్ట కొడుతున్నారని ఆరోపిస్తూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. పోలీసులు ఆందోళన కారులను అడ్డుకొని అరెస్టు చేశారు. సిపిఐ నేతలు, చేనేత నాయకులను బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జగదీష్,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వర రావులు మాట్లాడుతూ చేనేత రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని, చేనేత కార్మి కులకు కార్మికచట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జె.ఆర్.సిల్క్స యాజమాన్యం వారు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ స్థానిక చేనేత కార్మికులకు అన్యాయం చేస్తున్నాం న్నారు. సంబంధిత అధికారులు జె ఆర్. సిల్క్స యాజమా న్యంతోలాలుచిపడిఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పవర్ లూమ్స్‌లో రిజర్వేషన్ విధించ బడిన చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నార న్నారు. ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు,ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాధవస్వామి, పిల్లల మరి బాలకృష్ణ, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలా లక్ష్మీనారాయణ వెంకట్ నారాయణ వెంకటస్వామి, చట్ట గంగాధర్, ఏఐటీయూసీ నాయకులు రమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జేవీ రమణ ఎస్ హెచ్ భాష ఆదినారాయణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మారుతి సిపిఐ పట్టణ కార్యదర్శి రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప బత్తలపల్లి మండల కార్యదర్శి బండల వెంకటేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సకల రాజా పోతలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జే ఆర్ సిల్క్స యాజమాన్యం అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చడానికి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మిక సంఘాలు ఏకమయ్యాయన్నారు. స్థానిక చేనేత కార్మికులకు పనులుకల్పించకుండా బిహారీ లచే పనులు చేయించుకోవడంతో పాటు జెట్ మగ్గాలు ఏర్పాటు చేసుకొని చేనేత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు 200 జెట్ స్పీడ్ మగ్గాలు వేసి చేనేత పరిశ్రమను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొనిఏకచత్రాధిపత్యం వహించాలన్న దుర్బుద్ధితో చేనేత వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్నార న్నారు. కనుక చేనేత కార్మికులందరూ ఏకమై ఉద్యమించాలనిపిలుపునిచ్చారు. అక్రమా లకు పాల్పడుతున్న పవర్ లూమ్స్ పై చర్యలు తీసుకో వాల్సిన ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని తిరుపతి లో నెలకొల్పారని అక్కడి నుండి అధికారులు వచ్చేదెన్నడని, వారి రాక సమాచారం ముందుగానే పవర్ లూమ్స్ యజమానులకు తెలిసి వారు అప్రమత్తమవుతున్నారన్నారు. కనుకఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ధర్మవరంలో నెలకొల్పాలన్నారు. ఈవిషయంలో జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మలు కృషి చేయాలని నేతలు డిమాండ్ చేశారు.






# రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లను తొలగించండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్



**సింగనమల సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** సింగనమల మండలం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ. వాహనాలు రాకపోకలకు ఇబ్బందులుగా ఉన్న తరిమెల గ్రామం నుండి సింగనమల పోయేవరకు..నిధనవాడ గ్రామం నుంచి అనంద రావుపేట గ్రామం మెయిన్ రోడ్డు రస్తా లుకు ఇరువైపులా ముళ్ళ పొదలతో కంప చెట్లు ఏప్‌గా పెరిగి యాక్సిడెంట్లు అవ్వడానికి అవకాశం ఉంది. గతంలో ఇలాగే ముళ్ళ కంపులు చెట్లు పే రిగి ఉంటేఅనంద రావుపేట గ్రామంలో యాక్సిడెంట్ అయ్యి ప్రాణాలు కోల్పోయి. కాళ్లు చేతులు. విరిగిన పరిస్థితి ఏర్పడి ఉంది. కావున ప్రభుత్వం వారు ఈ రోడ్డు రాస్తాకి ఇరువైపులా ఉండే ముళ్ళ కంప చెట్లను పరిశీలన చేసి. జెసిపి సహాయంతో ముళ్ళ కంప చెట్లను తొలగించే విధంగా చూడాలని ప్రభుత్వ అధికారులకు విన్నపం తెలియజేస్తున్నాం. లేదంటే ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలుచేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సుంకన్న కొండారెడ్డి సూర్య ప్రకాష్ రామాంజనేయులు శ్రీనివాసులు. ఎర్రి స్వామి. ధన. ఆంజనేయులు కుళ్లాయ స్వామి లక్ష్మీనారాయణ . వెంకట్ నారాయణ నాగేంద్ర. వెంకటస్వామి ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో బారికేడ్లు అందజేత : సీఐ మనోహర్



**గుంతకల్లు సెప్టంబర్ 26 మనంన్యూస్ :** పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా మరియు బళ్లారి జిల్లా, కర్నూల్ జిల్లాలకు సరిహద్దు ప్రాంతంగా ఉన్నందున పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతూ ఉన్నాయి. ఈ సమస్యలు తెలుసుకున్న క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చి గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సుమారు 30,000/- రూపాయలు విలువ చేసే 8 ట్రాఫిక్ బారికేడ్ లను ఈ బారికేడ్ లను సంస్థ రీజనల్ మేనేజర్ గౌస్ పీర్ గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి సీఐ మనోహర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ మేనేజర్ గంగాధర్ స్వామి, బ్రాంచ్ మేనేజర్ జనార్ధన్ పోలీస్ సిబ్బంది ఎల్లప్ప ,సునిల్ పాల్గొన్నారు.

# 50 శాతం డిస్కౌంట్‌తో నథింగ్ సేల్స్ ప్రారంభం



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ప్రముఖ వినియోగదారు టెక్ బ్రాండ్, నథింగ్, హెచ్ 1 2024లో 567 శాతం వృద్ధితో దేశంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్‌గా నిలిచింది. రాబోయే ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ కోసం సరికొత్త, అత్యంతగా కోరుకునే నథింగ్, సిఎంఎఫ్ ఉత్ప త్తులపై గొప్ప డిస్కౌంట్లను ప్రకటించింది. 50 శాతానికి పైగా డిస్కౌంట్లతో అతి తక్కువ ధరలు ప్రకటించిన నేపథ్యంలో నేటి నుంచి ఫ్లిప్ కార్ట్ లో ఈ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి.

# వందరోజులు ఎన్డిఏ పరిపాలనకు ప్రజలు పెట్టినపేరు ఇది మంచి ప్రభుత్వం

– నాడు వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి సర్వనాశనం – నేడు సిఎం చంద్రబాబు గ్రామాల అభివృద్ధికి పెద్దపీట – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**అమరాపురం, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డిఎ వందరోజుల పరిపాలనలో ప్రజలు పెట్టినపేరు ఇది మంచి ప్రభుత్వం మని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. అమరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ నాగవ్వనహల్లి గ్రామంలోని వడ్రహట్టిలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా రాజు తొలిసారిగా నాగవ్వనహల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలను క్రెన్ సాయంతో ఎమ్మెల్యే రాజుకు వేసి ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు మహిళలతో కలసి సభావేదిక వరకు భారీ ఊరేగింపు చేపట్టారు. వందరోజులు పరిపాలనలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోక పోవడంతో ఎన్డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ పంచాయతిల అభివృద్ధికి రూ వేలకోట్లు నిధులు మంజూరు చేసిన ఘనత సిఎం నారా చంద్రబాబుకు దక్కిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చలన్న సంకల్పంతో ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. వైసిపి పాలనలో గ్రామాల్లో వీధి దీపాలులేక, ఎన్నో గ్రామాల్లో తాగేందుకు గుక్కెడు మంచినీరులేక ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెట్టిన శాపనార్తలే జగన్ రెడ్డి కొంపముంచిందన్నారు. ఏది ఏమైనను సంపద సృష్టించడం, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఇంచార్జ్ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంఘప్ప, రాష్ట్ర టిడిపి రైతు



ప్రతినిధికెఎన్‌పల్లి సురేష్, పార్టీశ్రేణులు తదితరులు కలసిఇంటింటావెళ్లిఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది,మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయకుడు కె. నరసింహమూర్తి, మాజీమండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి,మండల కన్వీనర్ గణేష్, క్లస్టర్ ఇంచార్జ్ గౌడనకుంట జయరామప్ప, ఎస్సీసెల్ అధ్యక్షుడు జయకుమార్, స్థానిక నాయకులు మంజునాథ్, సిద్దేశ్వర,సిద్దప్ప,ఎల్ఐసి తోటదవర నాగరాజు, గౌడనకుంట చెరువు ఆయకట్టు మాజీ అధ్యక్షుడు కె. హనుమంతరాయ, బంగారి, తదితరులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎరుకుల లక్ష్మీదేవిని దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ఎరుకుల గుజ్జల లక్ష్మీదేవిని దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. కూడేరు మండలం జయపురం గ్రామానికి చెందిన ఎరుకల గుజ్జుల లక్ష్మీదేవి, ఆమె భర్త ఎరుకుల గుజ్జల సంజీవరాయుడుపై అదే గ్రామానికి చెందిన బోయ మద్రిస్వామి, అతని భార్య సుకన్య, అతని కొడుకు, కూతుర్లు, బావమరిది కలిసి మంగళవారం (24వ తేదీ) సాయంత్రం 7 గంటలకు రాళ్లు కట్టెలతో దాడిచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఏఎస్పీని బాధితులతోపాటు ఎన్‌టీఎఫ్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం మీడియాతో ఎన్‌టీఎఫ్ నాయకులు మాట్లాడుతూ గుజ్జల లక్ష్మీదేవిని, ఆమె భర్తపై బోయ మద్రిస్వామి, వారి కుటుంబ సభ్యులు దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించి, ఊర్లోనేఉండకూడదని,ఉంటే చంపుతామని, మీకు దిక్కున్నచోట చెప్పుకోండి.. అధికార పార్టీ వాళ్లమంటూ భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని కూడేరు పోలీస్ స్టేషన్ సీఐకు ఫిర్యాదు చేశామని, సీఐ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, తానేమీ చేయలేనన్నట్లుగా బయటకు పంపించేశారని ఆరోపించారు. ఈ విషయంపై తాము ఏఎస్పీని కలిసి వివరించామన్నారు. పోలీసు అధికారులు విచారణ చేపట్టి.. దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఎస్పీని కలిసిన వారిలో అనురాధ, లక్ష్మీదేవి, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను లక్షధికారులుగా చేయడమే చంద్రబాబు ధ్యేయం

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకుని లబ్దిపొందండి - మడకశిర ప్రాంత అభివృద్ధికి చంద్రన్న ప్రత్యేక చొరవ - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు




**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మహిళలను లక్షధికారులుగా చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయమని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తెలిపారు. అనరాపురం మండలం, తమ్మడేపల్లి పంచాయతీ నాగవ్వనహల్లి గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు ఇంచార్జ్ తిప్పేస్వామి, రాష్ట్రకుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప స్థానిక నాయకులు కలసి వెయ్యి మంది మహిళా సంఘాల సభ్యులకు రూ 6కోట్లు, మూడు లక్షలు బ్యాంకు రుణాలు మంజూరు చెక్ తో పాటు, అదేవిదంగా 16మంది సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా మంజూరైన రూ 13లక్షల 25వేలు చెక్ ను వారు పంపిణీ చేసారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను వారు తిలకించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, తదితర సేవలను సద్వినిగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజుమాట్లాడుతూసిఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒకటవతేదిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తో పాటు,ఉద్యోగస్తులకు జీతాలు అందుతున్న విషయం తెల్సిందేనన్నారు. పెన్షన్ పంపిణికి గుండుమలకు సిఎం వచ్చిన సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీలో భాగంగా అమరాపురం మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ప్రససింగ్ యూనిట్‌ఏర్పాటు, చింతమార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా నుంచి పెనుగొండ, మడకశిర,గుడిబండ, ఆమరాపురం మీదుగా హిరియురు కు నేషనల్ హైవే మంజూరు చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో ఎచ్విడిఎస్ పథకం కింద రైతులకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఒక్క ట్రాన్స్ఫార్మర్ కూడా మంజూరు చేయలేదన్నారు. ఏది ఏమైనను మడకశిర ప్రాంత అభివృద్ధికి సేవకుడిగా తనవంతు బాధ్యతగా పాటుపడుతానని ఎమ్మెల్యే రాజు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయకుడు కె. నరసింహమూర్తి, మాజీ మండలకన్వీనర్‌శివరుద్రప్ప,మండల కన్వీనర్ గణేష్, కార్యదర్శి జయరామప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జైకుమార్,స్థానిక నాయకులు మంజునాథ్,సిద్దేశ్వర, సిద్దప్ప, మంజునాథ్ తదితరులుటిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణ భూమి ఎరువుల కర్మాగారం ఆకస్మిక తనిఖీ

జిల్లా వ్యవసాయసంచాలకులు వెంకట రాముడు



**శింగనమల సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని బండమీద పల్లి సమీపాన వెలసిన స్వర్ణ భూమి ఫెర్టిలైజర్ ఆర్గానిక్ ఎరువుల తయారీ కర్మగారాన్ని గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం,వెంకట రాముడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, .లైసెన్స్,స్టాక్ రిజిస్టర్,గోడౌన్ స్టాక్ , లాబొ రేటరీని పరిశీలించారు, ఎటువంటి లోటు పాట్లకు తావివ్వకూడదని, స్టాకుని రిజిస్టర్‌లో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్,కర్మాగార యాజమాన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయం అధికారి



**గార్లదిన్నె సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రికార్డ్స్ అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది. గ్రంథాలయ సభ్యత్వం పెంచవలసిందిగా గ్రంథాలయాధికారిణికి ఆమె సూచించారు. అలాగే గ్రంథాలయ సెస్సు గురించి పంచాయితీ అధికారులతో మాట్లాడి గ్రంథాలయ సెస్సు కట్టించవలసిందిగా గ్రంథాలయాధికారిణికిఆమెసూచించారు. గ్రంథాల యాధికారిణికె. యం. శిరీష , గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**గోరంట్ల సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని శ్రీకృష్ణదేవ రాయ జూనియర్ కళాశాల ఎస్పీవీఎం డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం, విజయలక్ష్మి ఎన్ఎస్ఎస్పిఓ లు ఆజాద్ రఘునాథ్ రెడ్డి బాల మోహన్ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అవడం పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భక్తవత్సలం మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి ఎస్ ఎన్ చేతన్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు క్లీనన్స్ ఈజ్ సర్వీస్ అనే నినాదంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా విధంగా కళాశాల లో కూడా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాలించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలు గుతారని, అదే




రీతిలో మన కళాశాలలో కూడా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఎక్కడ పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, అదేవిధంగా కళాశాల ఆవరణ ప్రాంతాలలో నీరు నిలవకుండా, దోమలు ప్రబలకుండా, మురికి నీరు నిలవకుండా ఉండటంతో కళాశాల ఆవరణలోపిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల అధ్యాపకులు శ్వేత లక్ష్మీ రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి రంగనాథ స్వామి ఆలయ జీర్ణోదరణకు విరాళం

మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు

**గోరంట్ల సెప్టెంబర్ 26 మనంన్యూస్** : గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ కస్తూరి రంగనాథ స్వామి దేవాలయం జీర్ణోదరణ కోసం వానవోలు గ్రామస్తులైన మాజీ సింగల్ విండో అధ్యక్షులు కరణం రాజేంద్రప్రసాద్, వారి సోదరుడు లక్ష్మీనారా యణ రావు కుటుంబ సభ్యులు తమవంతు సహాయంగా స్వామివారికి 1,11,111 (అక్షరాల ఒక లక్ష పదకొండు వేల నుట పదకొండు రూపాయలు) విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీ కస్తూరి రంగనాథ స్వామి ఆశీర్వాదం వారి కుటుంబ సభ్యులకి ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలు మరియు కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం



**అనంతపురం, సెప్టెంబర్ 26, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు మళగవేలి లక్ష్మిరెడ్డి, సతీమణి అరుణ,వారికుమారుడుచిరంజీవి నిఖిల్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం చేయడం మాకెంతో సంతోషంగా ఉంది. ట్రస్ట్ చైర్ పర్సన్డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంతధనంఅవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయమన్నారు.ఇవాళదాదాపు200 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీమతిసోదామణి,నబి రసూల్, సుబ్బారావు, ఓబులపతి, కిష్టప్ప, రవికుమార్, చంద్రశేఖర్, నల్లప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షునిగా హరిజన రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక...




**గార్లదిన్నె సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి సమావేశం బుధవారం అనంతపురంలో నిర్వహించారు. అందులో భాగంగా ఎస్సీఎస్టీజిల్లాఅధ్యక్షునిగాహరిజనరామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ఎస్సీ ఎస్టీ సమస్యల కొరకు, విద్యార్థుల సమస్యలపై ఎస్సీ ఎస్టి పేద ప్రజలకు ఏ సమస్యలు ఎదురైనా వాటికోసం పోరాటం చేస్తామని గ్రామీణ ప్రాంతాల్లో భూసమస్యలపై పోరాటాలు చేసి తగిన న్యాయం జరిగేలా చుస్తామని అందరికి అందుబాటులో ఉండి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారి కోసం కృషి చేస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన మా అధ్యక్షులకి ఉపాదక్షులకు ప్రధాన కార్యదర్శిలకు కృతజ్ఞత తెలియజేసారు.

## గోరంట్ల బాలికల పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయి ఆట పోటీలకు ఎన్నిక...

**గోరంట్ల సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మండల స్థాయి నుండిజిల్లా స్థాయిఆటపోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవిలత వ్యాయామ ఉపాధ్యాయులు సూర్యనారాయణమ్మ, యమున తెలిపారు. వీరిలో అండర్17షాట్పుట్లోభవిష్యలక్ష్మి,అండర్14సెటిల్బ్యాడ్మింటన్లో దీపిక, అండర్14లోచెస్లోశ్వేత,అండర్14వందమీటర్లపరుగుపందెంలో కళ్యాణి జిల్లా స్థాయిఆటపోటీలకుఎన్నికైనట్లువ్యాయామఉపాధ్యాయురాల్లు తెలిపారు. జిల్లా స్థాయిఆటపోటీలకుఎన్నికైనవిద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయబృందం, ప్రధానోపాధ్యాయురాలు,పాఠశాలవిద్యార్థినిలు,మండలప్రజలు అభినందించారు.



# కార్పొరేట్‌కు దీటుగా సర్కార్ బడుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### రాయదుర్గం ఎంజేపీ స్కూల్‌కు రూ.22.50 కోట్లు - వచ్చే విద్యా సంవత్సరానికి భవనాన్ని సిద్ధం - రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత వెల్లడి



**రాయదుర్గం సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి నాణ్యమైన విలువలతో కూడిన విద్యను, కార్పొరేట్ పాఠశాలల విద్యకు దీటుగా సర్కార్ బడులలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట



మండలం గోనబావిలో అర్థాంతరంగా ఆగిపోయిన జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవనాలను మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన 4 ఎంజెపి హాస్టల్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.79 కోట్లు మంజూరు చేశారని, వాటిలో 22.50 కోట్లు రాయదుర్గం ఎం జె పి పాఠశాల నిర్మాణానికి వెచ్చించినట్లు మంత్రి సవితమ్మ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 107 గురుకుల పాఠశాలలు ఉండగా వాటిలో 105 పాఠశాలలు టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసినవేనని గుర్తు చేశారు. 2014-19లో గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాయదుర్గంలో ఎంజెపి స్కూల్ మంజూరుకు కృషి చేశారన్నారు. అప్పట్లో రైతులు ఉచితంగా ఆరున్నర ఎకరాలను ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్ ప్రభుత్వం...72 శాతానికి పైగా పూర్తయిన భవనాన్ని పట్టించుకోలేన్నారు.బీసీవిద్యార్థులు చదువుకోవడం ఇష్టం లేని జగన్ బీసీ హాస్టల్ పై చిన్న చూపు చూశారన్నారు. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాలుగు పాఠశాలల భవనాలు ఐదేళ్ల నుంచి అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రారంభమైన పాఠశాలలు వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలు అర్థాంతరంగా ఆగిపోయినవిమరలకూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాధ్యపడిందని గుర్తు చేశారు. కాబట్టి వచ్చే విద్య సంవత్సరానికి ఈభవనంనిర్మాణంపూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురానున్నామని మంత్రి సవితమ్మ వెల్లడించారు.కార్యక్రమంలోఅధికారులు, పలువురుకూటమినాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ

**పుట్టపర్తి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శంకర్ నారాయణ, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఉపాధ్యా యులు విద్యార్థులు సహా హరిత విప్లవం కోసం పోరాటం చేస్తామని, గ్రామాల్లో ముమ్మరంగా చెట్లు నాటి సమస్త జీవరాసుల కోసం ప్రాణ వాయువు అందిస్తామని విద్యార్థులు ప్రతిన పూనారు. విద్యార్థులు ఒక్కొక్కరు ఒక చెట్టు పట్టు కొని పాఠశాల ఆవరణములో చెట్లు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ



ఇంటింటా చెట్టు ఊరంతా పచ్చదనం నింపే విధంగా 500 మొక్కలు ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి ఒక చెట్టుఇచ్చి ఒక గ్రీన్ బెల్ట్ కమిటీ ద్వారా గ్రామాన్ని పచ్చదనము చేయుటయే మా ఆశయం. సత్య సాయి జిల్లాను అన్ని గ్రామాలలో విలేజ్ గ్రీన్ బెల్ట్ కమిటీ లు ఏర్పాటు చేసి జిల్లా అంతటా చెట్లు నాటడమే. మా లక్ష్యమని, జిల్లా అధికారులుచొరవచూపాలనీ మేము 35 సంవత్సరాలుగా హరిత ఉద్యమాలు చేస్తూనే ఉన్నామని ఇప్పుడిప్పుడే ఉమ్మడి అనంతపురం జిల్లాలో హరిత ఉద్యమాలు ప్రారంభ మైనవనీ ఇది సత్యసాయి జిల్లా నుంచి ప్రారంభమై హరితాంధ్రప్రదేశ్ వరకు పచ్చదనం విస్తరింప చేయుటయే మా నినాదం. రాష్ట్రమంతటా లక్షలాది మంది ఉపాధ్యాయులు విద్యార్థులు మేలుకుంటే మరో హరిత విప్లవం పైన పోరాటం చేస్తే విజయం తప్పకుండా సాధించవచ్చు అని వారు తెలిపారు.

## ఆడుకుందాం రా...ఆరోగ్యంగా ఉందాం రా కార్యక్రమం

**లేపాక్షి సెప్టెంబర్ 26 మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలంలోనిమహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హిందూ నియోజక వర్గ స్థాయిలో ఆడుకుందాం రా ఆరోగ్యంగా ఉందాం రా కార్యక్రమంలో భాగంగానియోజకవర్గం స్థాయి లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి అధ్యక్షులు ఎం నరసింహమూర్తి జనసేన మండల అధ్యక్షులు



బాలాజీ గౌడ్ పాల్గొని పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పడుతూ పిల్లల మానసిక భౌతిక ఎదుగు దలకు క్రీడలు ఎంతో అవసరం అని తెలిపారు. క్రీడలు ఆడడం వలన చదువుకొనుటలో ఉన్న టెన్షన్ పోయి మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.

## పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి తనిఖీ

### పాఠశాలలకు ఉపాధ్యాయులు నిర్ణీత సమయంలో హాజరు కావాలి



**గోరంట్ల సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి 2 కే.గోపాల్ గురువారం తనిఖీలు నిర్వహించారు.చోండూరు వాండ్ల పల్లి ప్రాథమిక పాఠశాల, గోరంట్ల ప్రభుత్వ ఆస్పత్రి వద్దనున్న ప్రభుత్వ పాఠశాల, కొండ్రెడ్డిపల్లి, ఎగువ గంగంపల్లి, గోపి దేవరపల్లి గ్రామాలలోని పాఠశాలలను తనిఖీ నిర్వహించి పాఠశాలలోనే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని, పరీక్షల నిర్వహణ, పాఠశాలలో చేపడుతున్న మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులందరూనిర్ణీతసమయానికి హాజరుకావాలని, విద్యార్థులకుగుణాత్మకవిద్యను అందించాలని ఆదేశించారు. పాఠశాలలకునిర్ణీతసమయంలో హాజరుకాని ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలోని ఎగువ గంగంపల్లి పాఠశాలలోమధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి ఎంఈఓ గోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు.



# మాది ఎప్పటికీ మంచి ప్రభుత్వమే : ప్రజల కోరికలన్నీ నెరవేరుస్తాం

## అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రావణి



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్26, మనంన్యూస్ :** మాది ఎప్పటికీ మంచి ప్రభుత్వమే, ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా ప్రజా సమస్యలన్నీ పరిష్కరించి మరో ఐదేళ్లు మాది మంచి ప్రభుత్వమే అని నిరూపించుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం, గ్రామ పంచాయతీలోని హమాలీ కాలనీ యందు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వము కార్యక్రమం" లో భాగంగా జనచైతన్య నగర్ కాలనీ యందు గ్రామపంచాయతీకి సిసి రోడ్ల అభివృద్ధికి గాను 1 కోటి 30 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఆ తర్వాత ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ప్రసంగిస్తూ పంచాయతీలోని ఇంటి పట్టాలు లేని ఇండ్ల గురించి సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని ప్రజలకు తెలిపారు. అలాగే కాలనీలో ప్రజలు నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ అధికారుల బదిలీల తర్వాత ఆర్.డబ్ల్యు.యస్. అధికారులు ను కాలనీలకు పంపించి నీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్తు సరఫరా సమస్యలు పరిష్కారం చేయిస్తామని తెలిపారు. హమాలీ కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు, జన చైతన్య నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 3 పంచాయతీలకు స్వచ్ఛభారత్ కింద 3 ట్రాక్టర్లను పంపిణీ చేశారు. అలాగే పొదుపు సంఘాలకు 62 లక్షల 50 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన గర్భవతుల శ్రీమంత కార్యక్రమం, చిన్నపిల్లలఅక్షరాభ్యాసకార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఇచ్చిన అన్ని హామీలను పూర్తి చేస్తామని, ఐదేళ్లు ఇది మంచి ప్రభుత్వం పాలన అందిస్తామని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పేర్కొన్నారు.





# గుమ్మనూరు సోదరులను సన్మానించిన మర్తాడు వాల్మీకులు





**గుంతకల్లు సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను గురువారం మర్తాడు వాల్మీకి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.గార్లదిన్నెమండలంమర్తాడుగ్రామానికిచెందిన సర్పంచి ఓబుళపతి,మాజీఎంపిటిసి రాజు ఆధ్వర్యంలో వాల్మీకి సంఘం సభ్యులు గురువారం గుంతకల్లులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే జయరాంను, సోదరుడు నారాయణస్వామిని, కుమారుడు ఈశ్వర్ ను కలిసి శాలవాలతో కప్పి,పూలహారలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ వాల్మీకులందరూ కష్టపడి పని చేసుకుని, బాగా చదువుకొని ఉద్యోగాలలోస్థిరపడాలని తెలియజేశాడు. టపాల్, అంచల వెంకట సాయి, రాచేపల్లిసురేష్తదితరులతోపాటుమర్తాడువాల్మీకిసంఘంసభ్యులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా అంబికా వీక్షిత్ జన్మదిన వేడుకలు

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుమారుడు డాక్టర్ అంబికా వీక్షిత్ జన్మదిన వేడుకలు జరిగాయి. జన్మదినం సందర్భముగా బుక్కరాయసముద్రం లో బస్టాండ్ దగ్గరలోని వాల్మీకి గుడి దగ్గర రక్త దాన శిబిరము, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి శ్రీలకు బ్రెడ్లు ఫ్రూట్స్ పంపిని చేసారు. ఈ కార్యక్రమంలో బి సీ సంక్షేమ సంఘం సింగనమల నియోజకవర్గ అధ్యక్షులు సింగనమల నరేష్ జనసేన నియోజకవర్గ నాయకులు సాకే మునీంద్ర టీడీపీ యువ నాయకులు సురేష్ జనసేన పార్టీ బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు జి ఎర్రిస్వామి మండల నాయకులు ఎర్రిస్వామి మునిరాజ్ ధన కామేష్ గౌతం సాయి తాహిర్ తేజ మధు కూటమి ప్రభుత్వ సభ్యులు పాల్గొన్నారు.



# వేళ పరిమళించిన మానవత్వం

## మరొక్కసారి విరాళామందించిన ఊరు వాకిలి సురేష్ నాయుడు

**పుట్టపర్తి సెప్టెంబర్ 26 మనంన్యూస్:** వరద బారిన పడి సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉండాలని మానవత్వం ఉందని నిరూపించుకుంటూ పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఊరు వాకిలి సురేష్ నాయుడు గురువారం మరొకసారి రూ 50 వేల రూపాయలను పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి అందజేశారు. గతవారం కిందట విజయవాడలో వరద బాధితు లకు సహాయార్థం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్‌కు లక్ష రూపాయలు చెక్కు అందించిన విషయం విధితమే సహాయక చర్యలను చేపడుతున్న ప్రభుత్వానికి తోడ్పాటు అందించేందుకు వివిధ వర్గాలు, ప్రాంతాల వారు విరాళాలను అందించాలని ఆయన ఈ సందర్భంగా ఆయన శ్రేయోభిలాషులను మిత్రులను కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఊరు వాకిలి సురేష్ నాయుడుని అభినందించాడు. అక్కడ ఉన్న కొంతమంది మానవత్వం పరిమళించిన వేళ ఆపదలో ఉంటే అండగా నేనున్నానంటూ సురేష్ ముందు ఉంటాడని పలువురు చర్చించుకున్నారు.



# ఎవరి ఈ ఇసుక అక్రమార్జన ఆశిస్తున్నది?

## ఎన్ని సంఘటనలు జరిగినా మేమింతే మాకేం అవసరం పోలీసులు...?

**పామిడి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని యదేచ్చగా పట్ట పగలే ఎన్నో పదుల సంఖ్యలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల దర్శన మిస్తాయిా ,కొందరు పత్రిక సంపాదకులు పోలిసు అధికారుల దగ్గరకు వెళ్లి ఇసుక తరలిస్తున్న ఫోటలను చూపించినా అధికా రులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మాముల్ల మత్తులో? మాకు వచ్చిన సమాచారం మేరకు మేము చూసుకుంటామని నిర్లక్ష్యపు సమాధం చెప్పి వదిలేస్తున్నారు ఎంత ప్రత్యక్షంగా చూసిన ఎవ్వరైనా చెబితే చంపుతామని బెదిరిస్తూ ఇప్పటికే కొన్ని చాలా గొడవలు కొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఇన పోలిసు అధికారులు మాత్రం మకేందుకులే అని వ్యవహరిస్తూ నారు

# అనంతపురం జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అనంత వెంకట్రాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి వైఎస్ఆర్సీపీ నాయకులు

**పామిడి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని వైఎస ఆర్సీపీ నాయకులు ముఖ్యంగా గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి,నాయకత్వంలోఅనంతపురంజిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అనంత వెంకట్రాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పామిడి మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారాయణ రెడ్డి , నాగూరు ఈశ్వర్ రెడ్డి, ఎద్దులపల్లి బాబు రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్య క్షుడు నాగేశ్వర్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మీసా లు రామచంద్ర,మండల సుధాకర్, సర్పంచులు, చంద్రా రెడ్డి, నారా యణస్వామి, నరసింహ,రామురెడ్డి,బైరెడ్డి,గజనంపల్లి దేవేంద్ర,ధనారెడ్డి, జానారెడ్డి, రామ కృష్ణారెడ్డి,మహేష్ రెడ్డి, కొండాపురం కాసిం, దేవేంద్ర,, గొర్ల సుంకన్న, బాల కృష్ణ,పుల్లయ్య,గోపాల్,వెంకటేష్‌నాయక్,గజనాంపల్లి రమేష్, నాగేష్, మైనార్టీ నాయకులు రజాక్,మల్లీ,హరి,రామ్ రెడ్డి,తిరుమలా రెడ్డి,హనుమంతు రెడ్డి, శివారెడ్డి,గౌరప్ప,లాలప్ప,తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.



# యూరియా కోసం రైతులు తిప్పలు... పడిగాపులు కాస్తున్న రైతులు

**బొమ్మనహాల్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** మండలంలో రైతులను యూరియా కొరత వేధిస్తోంది.వ్యవసాయ శాఖ, గోదాములు,ఎరువుల షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గంటలు, తరబడి వేచి చూస్తున్నామన్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన రైతుల పరిస్థితి ఇది. అవసరానికి రైతులకు తగినంత యూరియాను అధికారులు సరఫరా చేయడం లేదని రైతులు మండిపడుతున్నారు. కొందరూ ఫర్టిలైజర్స్ యజమానులు ముందస్తుగా వారికి కావలసిన రైతులకు,వారి వద్ద పంట మొదటి దశ నుండి పంట ఆఖరి వరకు వారి దుకాణంలో కొనుగోలు చేసిన వారికి మాత్రమే అందుబాటులో ఉంచుతూ, అవసరానికి కావలసిన చిన్నకార రైతులకు యూరియా అందుబాటులో లేదు, చాలా కొరత ఉందని డిమాండ్ కొరకు ఇలాంటి వాటికి తెర లేపుతున్నారని ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. ఇందుకు నిదర్శనం బొమ్మనహాల్ మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో యూరియా కొరకు ప్రభుత్వ సొసైటీ వద్ద బారులు తీరిన రైతులే నిదర్శనం.ఎందుకంటే ప్రస్తుతం ప్రతి రైతుకు దాదాపు 10 నుండి 20 బస్తాలు యూరియా అత్యవసరమైనదని, దీన్ని అందించడంలో ప్రభుత్వం, ముఖ్యంగా అధికారులు విఫలం. ఒక రైతు ఆధార్ కార్డుకు ఐదు బస్తాలే ఇవ్వడం కుదురుతుంది అనడం చాలా బాధాకరమని రైతులు అంటున్నారు. బారులు తీరిన రైతులను విచారించగా మండలంలో సుమారు 20వేల ఎకరాల నందు వరి పంట సాగు చేయగా, సాగు చేసిన పంటకు సరిపడు యూరియాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందుబాటులో ఉంచాల్సిన



అధికారుల అంచనా లెక్కలు తప్పాయి. ఎందుకంటే రైతులు ఎంత సాగు చేశారు, సాగు చేసిన వాటికి ఏవేవి అవసరం అవుతాయో వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అంచనాల ప్రకారం మండలంలో అందుబాటులో ఉంచాల్సిన అధికారులుఆనాడు తప్పుడు అంచనాల వల్లే ఈ కొరతకు కారణమని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు అంచనాలు వేయాలి, రైతులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని చెప్పినప్పటికీ వ్యవసాయ అధికారులకుఅవేవీపట్టించుకోకుండా,మండలంలో ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు...వారిచ్చిన కాసుల కక్కుర్తికి అలవాటు పడి చిన్న, పేద, కార రైతులను నట్టేట ముంచేస్తున్నారని పలువురిలో చర్చనీయాంశంగా మారడం గమనార్హం. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా కొరత లేకుండాచూడాలనిరైతులుకోరుచున్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ ను 'మనం 'వివరణ కోరగా.. మండలంలో యూరియా కొరత ఉండడంవాస్తవమే వాటిని త్వరలో కొరత లేకుండా చూస్తామని దాటవేశారు.